## మినీకథ

# అద్దెకొంప

సుంకర భాస్కరరావు



ఆ మధ్య, చాలా కాలం తర్వాత, ఓ పెళ్ళిలో బాల్యమిత్రుడొకడు కలిశాడు. మహా నగరంలో మంచి ఉద్యోగం చేస్తున్నాడు. పై సంపాదనా వుంది. భార్య కూడా ఉద్యోగం చేస్తోంది. ఈ మధ్య మంచి ఇల్లు కట్టుకున్నాడు. అందుకేనేమో, నన్ను చూడగానే అడిగేశాడు— "ఏరా! ఏదైనా ఇల్లు కట్టుకున్నావా? లేదా?" నవ్వుతూ సమాధానం చెప్పాను- చేత కాలేదని. ఒక గంట లెస్సనిచ్చాడు. అలాంటివాటికి అలవాటుపడ్డవాణ్ణే కాబట్టి ఓపిగ్గా విన్నాను.

"సొంత కొంప" పుట్టించటం తెలీక అద్దె కొంపతోనే తృప్తి పడుతున్నాను. అద్దె కొంపే నాకు స్వర్గం. 'అద్దెకొంప పార్టీ' నాది. ఆమాటకొస్తే, సొంత కొంపలు కట్టుకునీ అద్దెకొంపల్లో వుండే వాళ్ళెంత మంది లేరు? ఆ పాటిదానికి, సొంత కొంపదేనికిట?

అద్దెకొంప దొరకాలేగాని, మహా నగరాల్లో అద్దె కొంపకి మించిన అదృష్టం వేరే ఏమున్నది? 'పెళ్ళిచేసి చూడు, ఇల్లు కట్టి కనిపిస్తున్నాయి. ఇంటి యజమాని, అద్దెకున్నవాడు. కుతుబ్ మీనార్లు, చార్ మీనార్లు కట్టించినవారు కూడా, నేటి పిచ్చికగూళ్ళ లాంటి అద్దె కొంపల యజమానుల ముందు వెలవెలపోతారు. మనలో మనమాట. కుతుబ్ మీనార్లు చార్ మీనార్లు మనం వుండటానికి పనికిరావుగా! బహుశా అందుకే వాటిని కట్టించిన వారి గురించి ఎవరూ పట్టించుకోవటం లేదేమో! చూసి ఊరుకోవడం తప్పించి.

అద్దె కొంపలెలా వున్నా, నెల నెలా ఇచ్చుకునే అద్దె తప్పదు. అద్దె 'దారి తప్పకుండా' వస్తున్నంత వరకూ, వాటి గురించి

ఆ తర్వాత నుంచీ వాడి ప్రశ్న నా ప్రశాంత చిత్తాన్ని కాటువేయాలని చాలా సార్లు ప్రయత్నించింది. అవసరాలకే చాలని జీతంలోంచి సొంతకొంపని పుట్టించే గారడీ నాకు చాతకాదు. చిన్న చిన్న అవసరాలకు అప్పుల్ని పుట్టించటం తెల్సు. పుట్టిస్తున్నాను. పిల్లల్ని పుట్టించటం తెలుసు కాబట్టి అదీ సాధించగలిగాను. ఎటొచ్చీ చూడు! అన్నారు ఆ రోజుల్లో. ఈ రోజుల్లో అది సరికాదు. 'పెళ్ళి వేయగానే పండుగ కాదు. కొత్త జంటకి ఇల్లు పట్టి చూడు' అనాల్సిన రోజులివి. అద్దె కొంపంటే మాటలా? అదంత సులభమా దొరకటానికి?

చాలావరకు జాతిభేదాలు సమసిపోయాయి. ప్రస్తుతం రెండు కొత్త జాతులు మాత్రం ఏ యజమాని మాత్రం పట్టించుకుంటాడు? ఇంతకుముందు వుండే అద్దె కొంప తల మీద నుంచి నాలుగు పెంకులు గాలితో లేచిపోయాయి. అద్దె తీసుకోవటానికి మాత్రమే వచ్చే ఇంటి యజమాని అన్నీ శ్రద్ధగా వినేవాడు కాని, మళ్ళీ ఫస్టు తారీఖు వస్తేనే గాని కనిపించేవాడు కాదు. మళ్ళీ గాలిగాడు మా యింటి పెంకులను వెనక్కి పంపేస్తా

రేమోనని ఎదురుచూసి. విసిగిపోయాను. గృహ యజమానికి. గాలిగారికి నా మీద దయకలగలేదు. అందుచేత ఆ అద్దె కొంపని వదులుకొని. మరో అద్దె కొంపలోకి మార వలసి వచ్చింది.

అద్దె కొంపల గురించి యిప్పటికీ చెప్ప చెప్పుగా వున్న చాలా జ్ఞాపకాలున్నాయి. ఓ అద్దెకొంపని జీవితంలో ఎన్నటికీ మరిచి పోలేం. వర్షాకాలంలో బయటకెళ్ళాలంటే గొడుగు కావాలి. అంతవరకూ వర్వాలేదు. కాని ఆ కొంపలో. వుండటానికి కూడా. వర్షా కాలంలో మనిషికొక గొడుగు చొప్పున కావాలి.ఇంటియజమానికి నేను కనిపిస్తేచాలు చెముడు. చెప్పి చెప్పి విసిగిపోయాను. ఓ రోజున రిహార్సల్ వేసుకుని. ఇంటి యజ మాని రాగానే గట్టిగా అడిగేశాను– "ఈ ఇల్లు ఎన్నాళ్ళిలా కారుతుంది సార్?" బయట నింగికి చిల్లులు పడ్డట్టు అదేపనిగా కురుస్తోంది. ఇంటాయన నా ముఖంలోకి సీరియస్‌గా చూశాడు. నెమ్మదిగా నోరు విప్పి అన్నాడు– "వాతావరణ సూచన చూడలేదోయ్! నిన్ను చూస్తే జాలివేస్తూంది. పేపరు వంపిస్తాను. చదువుకో." దాంతో జ్ఞానోదయమయింది. మరో అద్దెకొంప చూసుకోక తప్పలేదు నాకు.

గోడకు మేకుకొట్టబోతే చాలు.తుపాకులు పట్టుకుని వస్తారు ఇంటి యజమానులు. అలాం. వారితో సహవాసంవలన. మనకు సహనం.ఓర్పు అలవడతాయి. "గుడ్ అవు టాఫ్ బెడ్" తీసుకోమన్నాడు ఆంగ్ల మహానుభావుడు. అద్దె కొంపలో వుండటం వలనే కదా– మనకీ లాభం కలుగుతూ వున్నది!

అద్దెకొంపలని సొంతకొంపలుగా చూసు కోమంటారు కొందరు ఇంటియజమానులు. చిన్నాపెద్దా రిపేర్లుంటే. సొంత కొంపగా భావించి అవన్నీ మనల్నే చూసుకోమం టారు. తరతమ భేదాలు నశించిపోయేలా చూసే బాధ్యత తామే వహిస్తారు. ఇలాంటి సందర్భాలలో గృహయజమానులు"ఆమాట కొస్తే. ఈ శరీరమే ఒక అద్దెకొంప కదండీ మాస్టారూ! రోగం రొష్టు వస్తే. మనం దీనికి వైద్యం చేయించటంలేదూ? అలాగే అద్దెకొంపలకు సొంత ఖర్చులతో రిపేర్లు చేయించటమూను!"

ఫస్టు తారీఖు రాబోతూవుండగా. ఇంటి యజమాని ముందుగానే ఇంటద్దె గురించి గుర్తు పెట్టుకుని మరీ గుర్తు చేస్తుంటాడు– "కొత్తింటికి ఇటుకలు తోలించాలి. వీలయితే రేపు ఓ గంట ముందే అద్దె పంపించండి రావుగారూ!" అనో. లేక అలాంటి మరేదో సాకుతో చాలా అందంగా. ఎప్పుడయినా ఇంటి యజమాని అలా గుర్తు చేయలేదను కోండి. అలాంటి పరిస్థితుల్లో మనమే ఆయ నకి గుర్తు చేసే దుస్థితిలో పడుతుంటాం.

ఓ అద్దె కొంపలో. ఒక రోజున గాఢ నిద్రలో వుండగా శ్రీమతి గాబరాగా లేపింది. "నాకు భయంగా వుందండీ! ఇప్పుడే భూకంపం ఒకటొచ్చింది. మళ్ళీ మరొక భూకంపం వస్తే ఈ ఇల్లు కూలిపోతుందేమో నండీ!" అంది నిజంగానే భయపడిపోతూ. "నోరు మూసుకుని పడుకో! భూకంప మొస్తే రానీయ్! ఇదేమైనా మన సొంత కొంపా ఏమిటి. భయపడటానికి! ఇది కాపోతే. మరో అద్దెకొంప దొరుకుతుంది మనకి!" అని దుప్పటి తన్నిపెట్టి గురక పెట్టాను. అద్దెకొంప కాబట్టేకదా. భూకం పానిక్కూడా భయపడలేదు ఆనాడు!

ఈ రోజుల్లో అద్దె కొంపవాడు ఐశ్వర్య వంతుడు. వదలరాదు అద్దెకొంప నెన్నటికీ. సొంత కొంప వున్నా అద్దెకిచ్చేయాలి. అద్దె కొంపలోన అమర సౌఖ్యం వుంది– ఇది అద్దె కొంప వేదసారం. ఇది ఈనాటి అద్దె కొంపల రన్నింగ్ కామెంట్రీ.




